Registered No. HSE/49. [Price : Rs. 2.00 Paise]

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 21] HYDERABAD, SATURDAY, DECEMBER 19, 2015.

## ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 19th December, 2015.

L. A. BILL NO. 21 OF 2015.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH INFRASTRUCTURE DEVELOPMENT ENABLING ACT, 2001.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty- sixth Year of the Republic of India as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Act, 2015. **Short title and commencement.**

(2) It shall be deemed to have come into force with effect on and from the 2nd December, 2015.

**2.** In the Andhra Pradesh Infrastructure Development Enabling Act, 2001, (hereinafter referred to as the Principal Act), in section-2, after clause (hh), the following clause shall be inserted, namely,- **Amendment of section-2. Act No.36 of 2001**

"(hhh) 'project' means a project deemed to have been initiated by the Government or the Government agency or the Local Authority, if (a) total budgetary allocation for development of such project has been made by the Government or the Government Agency or the Local Authority and (b) public announcements calling for bids for development of the project have been issued by the Government or Government Agency or the Local Authority.".

**Amendment of section-10**

**3.** In the Principal Act, in section-10, clause (j) shall be omitted.

**Amendment of Schedule-V.**

**4.** In the principal Act, in schedule-V, under heading "II. Asset Based Support", in item (i), for sub-item (a), the following shall be substituted, namely,-

"(a) Government owned land would be provided at concessional rates or otherwise for projects either,-

(i) On a lease hold basis where ownership would revert to the Government within a maximum period of 99 years from the date of grant of lease, or

(ii) On free hold basis."

**Repeal of Ordinance No.3 of 2015.**

**5.** The Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Ordinance, 2015 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Infrastructure Development Enabling Act, 2001 has been enacted to provide for the rapid development of physical and social infrastructure in the state and attract private sector participation in designing, financing, construction, operation and maintenance of the Infrastructure projects in the state.

Schedule – V of the said Act among other things contemplates to provide Government owned lands at concessional lease charges for projects where ownership would revert to the Government within a maximum period of 33 years from the date of grant of lease of land.

Government of Andhra Pradesh accords top priority to industrial development to make Andhra Pradesh a progressive and highly industrialized State, a State that is a centre of technology and innovation and a joyous population confident of its bright future. The new industrial policy also focuses on creating a conducive eco-system which makes industries based in Andhra Pradesh innovative and globally competitive. Government of Andhra Pradesh (GoAP) lays utmost emphasis on sustainable and infrastructural development anchored by capacity building at the grassroots level.

The Government of Andhra Pradesh also contemplates development of new infrastructure Projects in several sectors like Roads, Ports, Airports, Energy, Railways, Convention centers, Education centers by providing regional balance throughout the State.

Further, Government of Andhra Pradesh have initiated a number of measures to ensure that the residuary State of Andhra Pradesh starts its growth trajectory positively. Taking the process further the State Government has constituted seven missions in primary sector, infrastructure, industries, services, skill development, social sector & urban sector to fast track the growth process.

The Government has set a target of reaching double digit Gross State Domestic Product (GSDP) growth. The State Government has also identified 40 sectors (23 from primary sector, 6 from secondary sector and 11 from tertiary sector) as growth engines to boost State's economy, such as paddy, maize, groundnut, chilies, banana, mango, milk, meat, poultry, fisheries etc.

The Double Digit Growth would focus on the fast track growth; an ambitious and vigorous initiative planned by the Government of Andhra Pradesh using policy initiative, capital, and

infrastructure available where in a multi-pronged approach would be put in place to cover development goals at the district level.

In this context, as per the A.P. Tourism Policy, 2015-2020 the policy of land allotment on long lease for eligible Tourism Infrastructure Projects will be continued. The lease tenure can be maximum up to 33 years at the first instance, unless specified otherwise for Mega Tourism Projects. Where the developer has complied with all the terms and conditions of the lease or license during the tenure, they shall be eligible for an automatic extension. The terms of the next lease will be determined by the policy prevailing at that point of time. However, the "Right of First Refusal" will be given to the existing developers/operators as defined in the RFPs & Agreements.

As per the Andhra Pradesh Industrial Development Policy 2015-2020, Land shall be allotted on 99 years lease. SIPB may consider outright sale of land in the certain cases like investment exceeding 100 Crores, industries located in backward areas, projects identified by the Government as critical and prestigious etc.

Accordingly, Government have decided to amend the provisions of the Schedule 5(II) of the Act, which provides for only 33 years lease suitably. It has therefore become necessary to amend the said Act. opportunity has also been taken to provide a specific definition for the word "project" in the Act.

As the Legislature of the State was not then in session having been prorogued and as it was decided to give effect above decision immediately, the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Ordinance, 2015 ( A.P. Ordinance 3 of 2015) was promulgated by the Governor on the 2nd December, 2015.

The Bill seeks to replace the said Ordinance.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

**MEMORANDUM UNDER RULE 95 OF THE PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015, after it is passed by the State Legislature, may be submitted to Governor for his assent under Article 200 of the Constitution of India.

**NARA CHANDRABABU NAIDU**
CHIEF MINISTER

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legistlative (I/c)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, డిసెంబర్ 19వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 21వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలుకల్గించు చట్టము, 2001ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజా రాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1.(1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలుకల్గించు (సవరణ) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 2015 డిశెంబరు 2వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలుకల్గించు చట్టము, 2001 యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (హెచ్ హెచ్) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను అదేదనగా,- 2వ పరిచ్ఛేదము నకు సవరణ. 2001లోని 36వ చట్టము.

"(హెచ్ హెచ్ హెచ్). 'ప్రాజెక్టు' అనగా (ఎ) అట్టి ప్రాజెక్టు అభివృద్ధి కొరకు మొత్తం బడ్జెటు కేటాయింపులు ప్రభుత్వము లేదా ప్రభుత్వ ఏజెన్సీ లేదా స్థానిక ప్రాధికార సంస్థచే చేయబడిన యెడల, మరియు (బి) ప్రాజెక్టు అభివృద్ధి కొరకు బిడ్డును ఆహ్వానిస్తూ ప్రభుత్వము లేదా ప్రభుత్వ ఏజెన్సీ లేదా స్థానిక ప్రాధికార సంస్థచే బహిరంగ ప్రకటనలు జారీచేయబడిన యెడల, ప్రభుత్వము లేదా ప్రభుత్వ ఏజెన్సీ లేదా స్థానిక ప్రాధికార సంస్థచే ప్రారంభించబడినట్లుగా భావించబడిన ప్రాజెక్టు అనిఅర్థము.".

10వ పరిచ్ఛేదము నకు సవరణ.

3. ప్రధాన చట్టము యొక్క 10వ పరిచ్ఛేదములోని ఖండము (జె)ను వదలివేయవలెను.

5వ అనుసూచికి సవరణ.

4. ప్రధాన చట్టము యొక్క 5వ అనుసూచిలో గల "II. ఆస్తి ఆధారిత మద్దతు" అను శీర్షిక క్రింది అంశము (i)లోని, ఉప-అంశము (ఎ)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను అదేదనగా,-

"(ఎ) ప్రాజెక్టుల కొరకు ప్రభుత్వం సొంతంగా కలిగిఉన్న భూమిని,-

(i) లీజు మంజూరుచేసిన తేదీ నుండి 99 సంవత్సరముల గరిష్ట కాలావధి లోపల స్వామ్యత్వం తిరిగి ప్రభుత్వానికి సంక్రమింపజేయబడినపుడు లీజు హోల్డ్ ప్రాతిపదికపై గాని; లేదా

(ii) ఫ్రీహోల్డ్ ప్రాతిపదికపైగాని-

రాయితీ రేట్లపై లేదా ఇతరవిధంగా సమకూర్చడం జరుగుతుంది.".

2015లోని 3వ అధ్యాదేశము రద్దు.

5. ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలుకల్గించు (సవరణ) అధ్యాదేశము, 2015ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్రంలో భౌతిక మరియు సామాజిక మౌలిక సదుపాయములను త్వరితగతిన సమకూర్చుటకు మరియు రాష్ట్రంలోని మౌలిక సదుపాయాల డిజైనింగు, ఆర్థిక సహాయం, నిర్మాణం, కార్యవర్తన మరియు నిర్వహణలలో పాల్గొనేందుకు ప్రైవేటు రంగాన్ని ఆకర్షించడం కోసం ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలు కల్గించు చట్టము, 2001ని చేయడం జరిగింది.

ఇతర విషయములతోపాటుగా, చట్టము యొక్క అనుసూచి-5, ప్రభుత్వం తాను స్వంతంగా కలిగియున్న భూములను, భూమి లీజు మంజూరుచేయబడిన తేదీ నుండి గరిష్ఠంగా 33 సంవత్సరముల కాలావధి లోపుగా భూస్వామ్యత్వమును ప్రభుత్వానికి వాపసు వచ్చే ప్రాజెక్టులకు రాయితీ రేట్లపై సమకూర్చేందుకు వీలు కలిగిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతిశీల మరియు ఉన్నతమైన పారిశ్రామికీకరణ రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి, రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు సమకూర్చేందుకు గాను, సాంకేతిక మరియు కొత్త రూపకల్పనల కేంద్రంగా తయారుచేసి అందరి ప్రజలకు ఉత్సాహభరితమైన ప్రకాశవంతమైన భవిష్యత్తును సాగించే రీతిలో మనోనిశ్చలతను చేకూర్చడానికి అత్యంత ప్రధాన ప్రాముఖ్యతను ఇస్తున్నది. కొత్త పారిశ్రామిక విధానం వల్ల అనుకూలమైన పర్యావరణాన్ని సృష్టించే విషయంపై కూడా దృష్టిని సారించేందుకు వీలుకలుగుతుంది. దీనివల్ల పరిశ్రమల ఆధారిత ఆంధ్రప్రదేశ్ గాను, ప్రపంచవ్యాప్తంగా కొత్త రూపకల్పనలకు, పోటీ తత్వాన్ని పెంపొందించే స్థావరంగా చేయడానికి ఈ కొత్త పారిశ్రామిక విధానం ఎంతో తోడ్పడుతుంది. క్రిందిస్థాయి నుండి సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా పారిశ్రామిక అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత గట్టి పట్టుదలతో ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రోడ్లు, ఓడరేవులు, విమానాశ్రయములు, ఇంధనం, రైల్వేలు, సాంప్రదాయ కేంద్రాలు, విద్యా కేంద్రాలు వంటి అనేక రంగాలలో కొత్త మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అభివృద్ధికి కూడా నిరంతర కృషి జరిపి, రాష్ట్రమంతట ప్రాంతీయ సమతుల్యాతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నది.

అంతేకాక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సరైన గతిమార్గంలో తన పెరుగుదలను ప్రారంభించేందుకు వీలుగా, రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టింది. ఈ ప్రక్రియను మరింత ముందుకు తీసుకొని పోయేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక రంగం, మౌలికసదుపాయాలు, పరిశ్రమలు, సర్వీసులు, నైపుణ్యాభివృద్ధి, సామాజిక మరియు పట్టణ రంగాల పెరుగుదల ప్రక్రియ మరింత త్వరిగతిన పురోగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏడు కార్య వర్గాలను ఏర్పాటుచేసింది.

రాష్ట్ర స్థూల స్వదేశీయ (జాతీయ) ఉత్పత్తి పెరుగుదల (జీఎస్ డీపీ)ను రెండంకెల స్థాయికి చేర్చడాన్ని రాష్ట్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొన్నది. వరి, మొక్కజొన్న, వేరుశెనగ, ఎండుమిర్చి, అరటి, మామిడి, పాలు, మాంసము, కోళ్ల పెంపకం, మత్స్య పరిశ్రమ మొదలైనటు వంటి రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధిని మరింత ఉజ్వలంగా ముందుకు తీసుకొని పోయే 40 రంగాలను (ప్రాథమిక రంగం నుండి 23, మాధ్యమిక రంగము నుండి 6, మరియు మూడవ రంగం నుండి 11) రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జిల్లాస్థాయిలో లభించే ఆరంభ విధానం, పెట్టుబడి మరియు మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ బహుముఖ విధానాలతో, ఉన్నత స్థితిని ఆశించే మరియు బలీయమైన ప్రారంభ లక్ష్యాన్ని త్వరితగతిన సాధించడం ద్వారా రెండంకెల పెరుగుదలపై దృష్టిని కేంద్రీకరించింది.

ఈ సందర్భముగా, ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం, 2015-2020 ప్రకారం, దీర్ఘకాలిక లీజుపై అర్హ మైన పర్యాటక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు దీర్ఘకాలిక లీజుపై భూమి కేటాయింపు విధానాన్ని కొనసాగించడం జరుగుతుంది. భారీ పర్యాటక ప్రాజెక్టులకై ఇతర విధంగా నిర్ధిష్టపరచినవే తప్ప మొదటిసారి లీజు కాలావధి గరిష్టంగా 33 సంవత్సరాలుగా ఉంటుంది. అభివృద్ధిదారు లీజు లేదా లైసెన్సు కాలావధిలో, దాని షరతులు మరియు నిబంధనలను పాటించిన యెడల, వారంతట వారే పొడిగింపుకు అర్హులై ఉందురు. తదుపరి లీజు షరతులు, ఆ సమయమునందు అమలులోఉన్న విధానాన్ని అనుసరించి నిర్ణయించడం జరుగుతుంది. అయినప్పటికిని 'మొదటి తిరస్కరణ హక్కు' ఆర్.ఎఫ్.పి.లు మరియు ఒప్పందములలో నిర్వచించబడినట్లుగా ప్రస్తుతము ఉన్న అభివృద్ధిదారులు/నిర్వహణదారులకు ఇవ్వడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి విధాన నిర్ణయము 2015-2020ల ప్రకారం భూమిని 99 సంవత్సరాల లీజుకు కేటాయించడం జరుగుతుంది. రూ.100 కోట్లకు మించిన పెట్టుబడి, వెనుకబడిన ప్రాంతాలలో స్థాపించబడిన పరిశ్రమలు, ప్రభుత్వంచే క్లిష్టమైనవిగాను మరియు ప్రతిష్టాత్మకమైనవి గాను గుర్తించబడిన ప్రాజెక్టులకు కొన్ని సందర్భాలలో భూమిని ఏక మొత్తంగా అమ్మకము చేసే విషయాన్ని ఎస్ఐపిబి పరిశీలించవచ్చును.

తదనుసారంగా, 33 సంవత్సరాల లీజును సమకూర్చే చట్టములోని అనుసూచి 5(II) యొక్క నిబంధనలను తగిన విధంగా సవరించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అందుచేత సదరు చట్టమును సవరించాల్సిన అవసరం ఏర్పడింది. చట్టములోని "ప్రాజెక్టు" అను పదమునకు నిర్ధిష్టమైన నిర్వచనాన్ని సమకూర్చుటకు అవకాశమును తీసుకోవడం కూడా జరిగింది.

రాష్ట్ర శాసనమండలి అధివేశనావసానమై అప్పట్లో అధివేశనములో లేనందునను, పై నిర్ణయమును వెంటనే అమలుపరచవలసినదని నిర్ణయించబడినందునను, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వీలు కల్గించు (సవరణ) అధ్యాదేశము, 2015 (2015లోని 3వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 2015 డిసెంబరు 2వ తేదీన గవర్నరు జారీచేశారు.

ఈ బిల్లు సదరు అధ్యాయము స్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశింపబడినది.

నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలుకల్గించు (సవరణ) బిల్లు, 2015ని రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తం గవర్నరుకు సమర్పించవలెను.

**నారా చంద్రబాబునాయుడు**
**ముఖ్యమంత్రి**

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

***

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Hyderabad.